RNI-TELTEL/2017/72695

16 అక్టోబర్ 2022

# శుభ తెలంగాణ

ఆదివారం | మేడ్చల్

సంపుటి : 5, సంచిక :228

వెల: 4 రూ/.

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

Website: www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## ఒక్క రాజగోపాల్ రెడ్డి ధనవంతుడైతే..
# రైతుల ఆదాయం పెరగదు



**రంగారెడ్డి :** కేంద్రంలో అధికారంలో ఉన్న మోదీ ప్రభుత్వంపై టీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పరిధిలోని మన్నెగూడలో ఏర్పాటు చేసిన మునుగోడు రైతు సన్నాహక సదస్సులో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. బీజేపీని అధికారంలోకి తీసుకొస్తే.. రైతు ఆదాయం డబుల్ చేస్తానని మోదీ చెప్పిండు. ఒకే ఒక్క వ్యక్తి ఆదాయం పెరిగింది. అదానీ ఆదాయం పెరిగింది.. దేశమంతా పేదరికంలో ఉండిపోయింది. ఒక్కరో, ఇద్దరో ధనవంతులైతే దేశ సంపద పెరుగుతదని మోదీ ప్రభుత్వం అనుకుంటుంది. ఈ నల్లగొండ జిల్లాలో రాజగోపాల్ రెడ్డి ఒక్కడు ధనవంతుడైతే మొత్తం నల్లగొండ జిల్లా

వివరాలు 2లో..

## రాష్ట్రంలో రాహుల్ యాత్రపై
# పీసీసీ ఫోకస్



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** రాష్ట్రంలో రాహుల్ గాంధీ భారత్ జో డో యాత్రను సక్సె స్ చేయడంపై పీసీసీ ఫోకస్ పెం చింది. యాత్రను సక్సెస్ చేయడానికి కమిటీలు వేసింది. అంతేకాదు భారత్ జోడో యాత్రపై గ్రామగ్రామాన ప్రచారం చేయాలని డిసైడైంది. కాంగ్రెస్ నేత రాహుల్ చేపట్టిన భారత్ జోడో

వివరాలు 2లో..

## టీఆర్ఎస్ లో చాలా మంది
# అసంతృప్తిగా ఉన్నారు



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** అందరితో సన్నిహితంగా, ఆప్యాయంగా ఉండే సీఎం కేసీఆర్ ప్రజలకు దూరం అవుతున్నారని భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ అన్నారు. కేసీఆర్ వ్యవహార శైలితో టీఆర్ఎస్ పార్టీలో చాలామంది నేతలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఢిల్లీలో పలువురు బీజేపీ పెద్దలను కలిసిన అనంతరం ఢిల్లీ నుండి శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్న ఆయనకు అభిమానులు, కార్యకర్తలు ఘనస్వాగతం

వివరాలు 2లో..

## అయోధ్య రామమందిరానికి
# రూ. కోటి విరాళం



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** అయోధ్యలో నిర్మిస్తున్న రామ మందిర నిర్మాణానికి మునుగో డు బీజేపీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగో పాల్ రెడ్డి రూ. కోటి విరాళంగా ఇచ్చారు. ఈ విషయాన్ని ఆయన తన ట్విట్టర్ ద్వారా వెల్లడించారు. "నేను శ్రీరాముని భక్తున్ని అయోధ్య మందిరం కోసం నేను కష్టపడ్డ సొమ్ము కోటి రూపాయలు విరాళంగా ఇచ్చాను. గొంతు పోయిన వర్షం వచ్చిన ప్రచారం ఆపేది లేదు కేసీఆర్ని గద్దె దించుడే" అంటూ రాజగోపాల్ రెడ్డి ట్వీట్ చేశారు. కాంగ్రెస్ కు రాజీనామా

వివరాలు 2లో..

## తెలంగాణలో అడుగడుగునా టిడిపి చేసిన అభివృద్ధిని
# ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### సభ్యత్వ నమోదును ముమ్మరం చేయాలి

### తెలంగాణ టిడిపి నేతలతో భేటీలో చంద్రబాబు



**హైదరాబాద్,అక్టోబర్15 :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు శనివా రం ఎన్టీఆర్ భవన్ లో పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాల ఇంఛార్జులతో సమావేశమయ్యారు. పార్టీ సభ్యత్వ నమోదు, సంస్థాగత నిర్మాణంపై

వివరాలు 2లో..

# మునుగోడులో ప్రజలు బీఎస్పీని ఆదరిస్తున్నారు: ఆర్ఎస్ ప్రవీణ్

**(మునుగోడు/శుభ తెలంగాణ):** మునుగోడు మండలంలో బీఎస్పీ అభ్యర్థి శంకరాచారితో ఆర్ఎస్ ప్రవీణ్ కలిసి ప్రచారం నిర్వహించారు. మునుగోడులో ఓట్లు రాబట్టేందుకు ప్రధాన పార్టీల నేతలు ఓటర్లను ప్రలోభపెడుతున్నారని ఆరోపించారు.విచ్చలవిడిగా డబ్బు, మద్యం,ఇతర వస్తువులు పంపిణీ చేస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారని మండిపడ్డారు.ఓట్ల కోసం తాము ఒక్క రూపాయి కూడా పంచబోమని,అది ప్రజాస్వామ్యానికి విరుద్ధమని చెప్పారు. డబ్బు,మద్యం పంపిణీలో తాము వెనుకబడ్డా ప్రజల మద్దతు కూడగట్టడంలో మాత్రం ముందున్నామని ఆర్ఎస్ ప్రవీణ్ తెలిపారు.మునుగోడులో ప్రధాన పార్టీలన్నీ అగ్రవర్ణాలకే టికెట్లు ఇచ్చాయన్నారు. ఒక్క బీఎస్పీ మాత్రమే బీసీకి చెందిన శంకరాచారికి టికెట్ ఇచ్చిందని పేర్కొన్నారు.సమాజంలో 70 శాతం ఉన్న బీసీలను రాజకీయా పార్టీలు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు.ఓట్ల కోసమే తాను వృద్ధులను ఏసీ కారులో తిప్పాననడంలో అర్థంలేదని.బీఎస్పీకి



రాజ్యాధికారం వస్తే ఎలా ఉంటదో జస్ట్ శాంపిల్ చూపించానని స్పష్టం చేశారు.ఎవరెన్ని కుట్రలు పన్నినా మునుగోడులో గెలిచేది బీఎస్పీ మాత్రమేనని ఆర్ఎస్ ప్రవీణ్ ధీమా వ్యక్తం చేశారు.

## ఉప ఎన్నికలు వచ్చినయంటే
# టీఆర్ఎస్‌లో వణుకు



**నల్గొండ:** ఉప ఎన్నికలు అంటే టీఆర్ఎస్ నాయకులకు వెన్నులో వణుకు పుడుతోందని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ ఆరోపించారు. ఉద్యమ సమయంలో టీఆర్ఎస్ కు ఉప ఎన్నికలు ఊపిరిపోశాయని..ఇప్పుడు రాష్ట్రంలో వచ్చిన బైపోల్స్ టీఆర్ఎస్ పాలిట శాపంగా మారాయని తెలిపారు. దీనంతటికీ టీఆర్ఎస్ ప్రజా వ్యతిరేక పాలనే కారణమన్నారు. కేసీఆర్ పాలనపై రాష్ట్రంలో వ్యతిరేకత మొదలైందని.. దుబ్బాక, హుజురాబాద్ ఉప ఎన్నికల్లో అది స్పష్టంగా కనిపించిందని తెలిపారు. అందుకే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని ఎలాగైనా ఓడించాలని మంత్రులు, ఎమ్మెల్యేలను మునుగోడుకు పంపించారని కేసీఆర్ పై మండిపడ్డారు. మునుగోడులో టీఆర్ఎస్ పార్టీ గెలుస్తోందని కేసీఆర్, కేటీఆర్ చెబుతున్నారని, అదే నిజమైతే పెద్ద ఎత్తున

వివరాలు 2లో..

## పిల్లలకు బర్త్ సర్టిఫికెట్‌తో
# పాటే ఆధార్



ఆధార్ కార్డు జారీ విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అన్ని రాష్ట్రాల్లో అప్పుడే పుట్టిన పిల్లలకు బర్త్ సర్టిఫికెట్ తో పాటు ఆధార్ కార్డును జారీ చేయాలని నిర్ణయించింది. ఇప్పటికే తెలంగాణతో పాటుగా 16 రాష్ట్రాలలో ఈ విధానం అమలవుతుండగా, దేశంలోని అన్ని రాష్ట్రాలకు ఈ విధానాన్ని విస్తరించేందుకు యూనిక్

వివరాలు 2లో..

## మునుగోడులో ఓడిపోతామని తెలిసి
# టీఆర్ఎస్ కొత్త నాటకాలు



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** టీఆర్ఎస్ పని అయిపోయిందని, అందుకే బీఆర్ఎస్ పేరుతో రాజకీయాలు చేస్తున్నారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. మునుగోడులో ఓడిపోతామని తెలిసి టీఆర్ఎస్ కొత్త నాటకాలు మొదలుపెట్టిందన్నారు. ప్రజలు మార్పు కోరుకుంటున్నారని.. మాయమాటలు, మూటలతో టీఆర్ఎస్ గెలవలేదన్నారు.మునుగోడు ఉపఎన్నిక టీఆర్ఎస్ కు చివరి ఎన్నిక కావాలన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీలో రాజగోపాల్ రెడ్డి తరఫున ప్రచారం చేస్తున్న కిషన్ రెడ్డికి

వివరాలు 2లో..



## ఉగ్రవాదుల కిరాతకం..
# మరో కశ్మీరీ పండిట్ హత్య

జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదులు మళ్లీ రెచ్చిపోయారు. కశ్మీరీ పండిట్‌ను దారుణంగా కాల్చి చంపారు. షోపియాన్ జిల్లాలోని చౌదరీ గుండ్ ఏరియాలో పురాన్ క్రిషన్ భట్ అనే వ్యక్తిని అతని ఇంటి వద్దే కాల్చి చంపారు. భద్రతా బలగాలు ఆ ప్రాంతాన్ని ఆధీనంలోకి తీసుకొని టెర్రరిస్టుల కోసం గాలిస్తున్నాయి. పురాన్ క్రిషన్ కు భార్య, ఇద్దరు కూతుర్లు ఉన్నారు. కశ్మీర్ ఫ్రీడం ఫైటర్స్ అనే సంస్థ ఈ దాడికి బాధ్యత వహించిందని డీఐజీ సుజిత్ కుమార్ తెలిపారు. ఎందుకు హత్య చేశారన్న దానిపై విచారణ చేస్తున్నట్లు చెప్పారు. " కశ్మీరీ పండిట్ పురాన్ క్రిషన్ భట్ స్కూటర్ పై బయటకు వెళ్లి వచ్చాడు. ఆ సమయంలో అతడితో పాటు ఇంకో ఇద్దరు కూడా ఉన్నారు. గుర్తు తెలియని ఒక వ్యక్తి వచ్చి దాడికి పాల్పడ్డాడని ప్రత్యక్ష సాక్షులు చెప్పారు" అని సుజిత్ కుమార్ తెలిపారు.

వివరాలు 2లో..

## ప్రొఫెసర్ సాయిబాబా
# విడుదలపై సుప్రీం కోర్టు స్టే



**న్యూఢిల్లీ:** మావోయిస్టులతో సంబం ధా ల కేసులో ఢిల్లీ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్ సాయిబాబా?కు సుప్రీం కోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. సాయిబాబాతో పాటు ఐదుగురిని నిర్దోషులని.. జైలు నుంచి విడుదల చేయాలని బాంబే హైకోర్టు ఇచ్చిన తీర్పును

వివరాలు 2లో..

## రాజగోపాల్‌రెడ్డి స్వార్థంతోనే
# కాంగ్రెస్‌కు ద్రోహం చేసిండు



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** మునుగోడులో గెలుపు కోసం కాంగ్రెస్ నాయకులం తా పోరాడుతున్నారని ఎమ్మె ల్సీ జీవన్ రెడ్డి అన్నారు. రాజగోపాల్ రెడ్డి స్వార్థంతో కాంగ్రెస్ పార్టీకి ద్రోహం చేశాడని ఆరోపించారు. కోమటిరెడ్డి

వివరాలు 2లో..

# రాజగోపాల్‌రెడ్డి స్వార్థంతోనే కాంగ్రెస్‌కు ద్రోహం చేసిండు

-మొదటి పేజి తరువాయి

వెంకట్ రెడ్డి మానసికంగా ఒత్తిడికి గురవుతున్నారని అన్నారు. కాంగ్రెస్ నాయకుల మధ్య అభిప్రాయ బేధాలు ఉండొచ్చు గానీ గెలుపు కోసం అందరూ కలిసికట్టుగా కృషి చేస్తున్నారని చెప్పారు. టీఆర్ఎస్, బీజేపీ అధికార, ధన బలంతో ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తున్నారని జీవన్ రెడ్డి ఆరోపించారు. ఈ ఎన్నికల్లో ఓటర్లు ప్రలోభాలకు గురికాకుండా సరైన నిర్ణయం తీసుకుంటారని వ్యాఖ్యానించారు. మునుగోడు అభివృద్ధికి ఆ రెండు పార్టీలు చేసిందేమి లేదని విమర్శించారు.

# ఉప ఎన్నికలు వచ్చినయంటే టీఆర్ఎస్‌లో వణుకు

-మొదటి పేజి తరువాయి

మంత్రులు, ఎమ్మెల్యేలు మునుగోడులో మకాం వేయాల్సిన అవసరమేమొచ్చిందని ప్రశ్నించారు. డబ్బు, మద్యం పంచుతూ టీఆర్ఎస్ నేతలు మునుగోడు ప్రజలను ప్రలోభపెడుతున్నారని ఆరోపించారు. మునుగోడు ఉప ఎన్నిక రాష్ట్ర ప్రజల ఆత్మ గౌరవానికి, కేసీఆర్ అహంకారానికి మధ్య జరుగుతున్న పోరాటంగా లక్ష్మణ్ అభివర్ణించారు. మునుగోడులో టీఆర్ఎస్ ఓడిపోతుందని గ్రహించే కేసీఆర్ గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్లు, గిరిజన బంధు అంటూ డ్రామాలాడారని ఆగ్రహం వ్యక్తంచేశారు. కేసీఆర్ కు నిజంగా చిత్తశుద్ధి ఉంటే బీసీ బంధు ప్రకటించాలని సవాల్ విసిరారు. ప్రతిపక్షాల సూచనలను పట్టించుకోని కేసీఆర్.. మునుగోడు ఎన్నిక కోసం కమ్యూనిస్టుల పంచన చేరారని మండిపడ్డారు. టీఆర్ఎస్ ను గెలిపిస్తే మునుగోడును దత్తత తీసుకుంటానని కేటీఆర్ చెబుతున్నారన్న లక్ష్మణ్... మరి రాష్ట్రంలో టీఆర్ఎస్ అభ్యర్థులు గెలిచిన నియోజకవర్గాలను కేటీఆర్ ఎందుకు దత్తత తీసుకోవడం లేదని నిలదీశారు. కేటీఆర్ దత్తత తీసుకుంటేనే అభివృద్ధి జరిగితే.. మరి టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు దద్దమ్మలా అని ప్రశ్నించారు. మునుగోడు అభివృద్ధి కోసమే రాజగోపాల్ రెడ్డి రాజీనామా చేశారని, ప్రజలు ఆయన్ను భారీ మెజారిటీతో గెలిపించి టీఆర్ఎస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

# ప్రొఫెసర్ సాయిబాబా విడుదలపై సుప్రీం కోర్టు స్టే

-మొదటి పేజి తరువాయి

సస్పెండ్ చేస్తూ సుప్రీంకోర్టు ఇవాళ స్టే ఇచ్చింది. ప్రొఫెసర్ సాయిబాబా వైక్యాలన్ని దృష్టిలో ఉంచుకునైనా గృహ నిర్బంధంలో ఉంచాలని ఆయన తరపు న్యాయవాది బసంత్ విజ్ఞప్తి చేయగా సుప్రీంకోర్టు తిరస్కరించింది. సాయిబాబా నిర్దోషి అంటూ శుక్రవారం బాంబే హైకోర్టు ఇచ్చిన తీర్పుపై జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ). మహారాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఇవాళ అప్పీల్ పై విచారణ జరిపిన సుప్రీంకోర్టు బాంబే హైకోర్టు తీర్పును సస్పెండ్ చేసింది. అంతేగాకుండా మహారాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్ పై నాలుగు వారాల్లోగా సమాధానం తెలియజేయాలంటూ మాజీ ప్రొఫెసర్ సాయిబాబాతోపాటు ఇతర నిందితులకు నోటీసులు జారీ చేసింది. కేసు తదుపరి విచారణను డిసెంబరు 8 వ తేదీకి వాయిదా వేసింది.

# పిల్లలకు బర్త్ సర్టిఫికెట్‌తో పాటే ఆధార్

-మొదటి పేజి తరువాయి

ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఉడాయ్) చర్యలను ప్రారంభించింది. ఉడాయ్ దీనికి సంబంధించి రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియాతో కలిసి పనిచేస్తోంది.
ప్రస్తుతం ఐదేళ్లలోపు చిన్నారులకు ఆధార్‌కార్డు తీసుకున్నప్పటికీ వారి వేలిముద్రలు, ఐరిస్‌ను నమోదు చేయడం లేదు. దీంతో వారి తల్లిదండ్రుల ఆధార్‌తో అనుసంధానిస్తున్నారు. 5 నుంచి 15 సంవత్సరాలు నిండిన తర్వాత బయోమెట్రిక్ అప్‌డేట్ చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. దేశవ్యాప్తంగా దాదాపు 1000 రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ పథకాల్లో లబ్ధిదారులను ఆధార్ నంబర్ ఆధారంగానే నిర్ణయిస్తున్నారు. ఇప్పటి వరకు 134 కోట్ల ఆధార్ కార్డులు జారీ కాగా, వాటిలో కొత్తగా దరఖాస్తు చేసుకున్నవారు 20 కోట్ల మంది ఉన్నారు.

# మునుగోడులో ఓడిపోతామని తెలిసి టీఆర్ఎస్ కొత్త నాటకాలు

-మొదటి పేజి తరువాయి

మహిళలు మంగళహారతులు పట్టి స్వాగతం పలికారు. ముగిసిన నామినేషన్ల పర్వం మునుగోడులో నామినేషన్ల పర్వం ముగిసింది. దాదాపు 129 మంది అభ్యర్థులు, మొత్తం 187 సెట్ల నామినేషన్లు దాఖలు చేసినట్లు తెలుస్తోంది. ప్రధాన పార్టీలతో పాటు భూ నిర్వాసితులు, ఓయూ స్టూడెంట్స్, ఇండిపెండెంట్లు నామినేషన్లు వేశారు. ఇవాళ, రేపు నామినేషన్ల పరిశీలన జరగనుంది. నామినేషన్ల ఉపసంహరణకు అక్టోబర్ 17 చివరి తేదీ. నవంబర్ 3న పోలింగ్ నిర్వహించనున్నారు. 6న ఓట్లు లెక్కించి, ఫలితాలను విడుదల చేయనున్నారు. ఇక టీఆర్ఎస్ పార్టీ తరపున కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, బీజేపీ నుంచి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, కాంగ్రెస్ తరపున పాల్వాయి స్రవంతి బరిలో ఉన్నారు. వీరి మధ్యే ప్రధానమైన పోటీ ఉండనుంది.

# వీరప్పన్‌ను మట్టుబెట్టిన విజయ్ కుమార్ రాజీనామా

గంధపు చెక్కల స్మగ్లర్ వీరప్పన్‌ను స్పెషల్ టాస్క్ ఫోర్స్ సాయంతో మట్టుబెట్టిన ఐపీఎస్ మాజీ అధికారి విజయ్ కుమార్ హోంశాఖ భద్రతా సలహాదారు పదవికి రాజీనామా చేశారు. వ్యక్తిగత కారణాల వల్ల రాజీనామా చేస్తున్నట్లుగా ఆయన వెల్లడించారు. ఢిల్లీలోని ఆయన అధికార నివాసాన్ని ఖాళీ చేసి చెన్నైకి మకాం మార్చారు. తన పదవీకాలం అంతా సహకరించినందుకు ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, జాతీయ భద్రతా సలహాదారు (ఎన్ఎస్ఏ) అజిత్ దోవల్, ఎంహెచ్ఏ అధికారులు, అన్ని రాష్ట్రాల పోలీసు బలగాల అధిపతులకు విజయ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. 1975 బ్యాచ్ ఐపీఎస్ అధికారి అయిన విజయ్‌కుమార్.. కశ్మీర్‌లో బీఎస్ఎఫ్ ఐజీగా, చెన్నై పోలీస్ కమిషనర్‌గా పనిచేశారు. 2004లో వీరప్పన్‌ను మట్టుబెట్టడానికి తమిళనాడు ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్పెషల్ టాస్క్ ఫోర్స్‌కు చీఫ్‌గా పనిచేసి పక్కా ప్రణాళికతో వీరప్పన్‌ను అంతం చేశారు. విజయ్ కుమార్ 2019 నుంచి కేంద్ర హోంశాఖ భద్రతా సలహాదారుగా పనిచేస్తున్నారు.

# తెలంగాణలో అడుగడుగునా టిడిపి చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

-మొదటి పేజి తరువాయి

సమీక్షిం చారు. ఈ సందర్భంగా చంద్రబాబు మా ట్లాడుతూ " ప్రజల్లో టిడిపిపై అభిమానం నివురుగప్పిన నిప్పులా ఉంటుంది. అది ఎప్పుడైనా రాజుకుంటుంది, దానిని ఆర్పటంగాని, ఆపటంగాని ఎవరివల్లా కాదు..ప్రజల్లో ప్రగాఢ అభిమానం ఉన్న పార్టీ తెలుగుదేశం. అభిమానాన్ని ఓట్లుగా మార్చుకోవడమే నాయకత్వ పటిమ..
పని చేసే వాళ్లకే ప్రజల్లో గౌరవం ఉంటుంది.. ప్రజల్లో గౌరవం ఉంటేనే పార్టీలో గుర్తింపు.. పని చేయకుండా గౌరవం, గుర్తింపు దొరకవనేది గుర్తుంచుకోవాలి.
తెలంగాణ, ఏపి ఇరిగేషన్ ప్రాజెక్టులన్నీ టిడిపి రూపొందించినవే.. పవర్ ప్లాంట్లన్నీ టిడిపి నెలకొల్పినవే.. ఐటి, బిటి, ఫార్మా కంపెనీలన్నీ టిడిపి తెచ్చినవే.. సామాజిక సంపద అంతా టిడిపి వల్ల పెరిగిందే.. స్థానికంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేశాం, దేశాభివృద్ధికి దోహదపడ్డాం" అని చెప్పారు.
"వందేళ్ల బానిసత్వం, వందేళ్ల అభివృద్ధిగా దేశచరిత్రను వర్గీకరించాలి. టిడిపికి ముందు, టిడిపి తర్వాతగా రెండు తెలుగు రాష్ట్రాల చరిత్రను చూడాలి. ఒక పబ్లిక్ పాలసీ, ఒక విజన్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లను అభివృద్ధి పథంలో నిలిపింది. వాజ్ పేయి హయాంలో చేపట్టిన టెలికం రెగ్యులేటరీ పాలసీనే నేడు 5జీ కి బాటలు వేసింది. అప్పటి గోల్డెన్ క్వాడ్రిలేటరల్ రహదారులు, మైక్రో ఇరిగేషన్ సిస్టమ్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, బయో టెక్నాలజీ, ఫార్మా రంగాల అభివృద్ధి కొత్తపుంతలు తొక్కింది" అన్నారు.
"అభివృద్ధికి అడ్డుపుల్లలు వేయడం అనాగరికం.. పోటీబడి అభివృద్ధి చేయాలే తప్ప, చేసిన అభివృద్ధిని ధ్వంసం చేయరాదు.
కొండలు, గుట్టలతో ఉండే ప్రాంతాలన్నీ ఈరోజు సంపద సృష్టించే కేంద్రాలయ్యాయంటే అదంతా టిడిపి అభివృద్ధి చేసిన సైబరాబాద్ ఘనతే..హైస్కూలు కూడా లేనిచోట ఇంజనీరింగ్ కాలేజీలు నెలకొల్పాం" అని ఆయన తెలిపారు. నిన్న కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ టిడిపిలో చేరడం శుభపరిణామం. పార్టీలో చేరికలను మరింతగా ప్రోత్సహించాలి.
ఉన్న నాయకత్వం పదును తేలాలి, కొత్త నాయకత్వం రూపొందాలి. యువతకు పెద్దపీట వేయాలి. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయాలి" అని పిలుపునిచ్చారు. ఏ ఊరికి పోయినా, ఏ పని చూసినా తెలుగుదేశం చేసిన అభివృద్ధే కనిపిస్తుంది. ఏ ఊళ్లో స్కూల్ బిల్డింగ్ చూసినా, ఆసుపత్రి చూసినా, ప్రాజెక్టు చూసినా, పవర్ ప్లాంట్ చూసినా, ఇంజనీరింగ్ మెడికల్ కాలేజీలు చూసినా, ఐటి కంపెనీ చూసినా, ఫార్మా కంపెనీ చూసినా.. అంతటా టిడిపి చేసిన అభివృద్ధే అని తెలిపారు.
హైదరాబాద్ లో అడుగడుగునా టిడిపి అభివృద్ధి ముద్రే కనిపిస్తుంది. నన్ను గేలిచేయడం, నా విజన్ ను అవహేళన చేయడం ఇవాల్టిది కాదు..అప్పుడూ నన్ను ప్రపంచ జీతగాడన్నారు, విజన్ 2020ని 420అన్నారు, ఇంకా చాలా అన్నారు. అవహేళన చేసినవాళ్లే నా అభివృద్ధి ఫలాలు పొందారు, పొందుతున్నారు కూడా.. మనం చేసిన పనులన్నీ కళ్లముందే ఉన్నాయి. వాటి ఫలితాలే ఈనాటి ప్రగతిబాటలు" అన్నారు. సభ్యత్వ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. "టిడిపి చేసిన అభివృద్ధిపై ఇంటింటికి ప్రచారం చేయాలి.
తెలంగాణలో టిడిపికి పూర్వ వైభవం తేవడమే శతజయంతి సందర్భంగా ఎన్టీఆర్ కు నివాళిగా చంద్రబాబు పేర్కొన్నారు.
ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్రపార్టీ అధ్యక్షులు బక్కని నర్సింహులు, పోలిట్ బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర రెడ్డి, రాష్ట్రపార్టీ వ్యవహారాల ఇన్ ఛార్జి కంభంపాటి రామమోహన రావు, జాతీయ అధికార ప్రతినిధి నన్నూరి నర్సిరెడ్డి, తిరునగరి జ్యోత్స్న, సామా భూపాల్ రెడ్డి, బంటు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదుల కిరాతకం.. మరో కశ్మీరీ పండిట్ హత్య

-మొదటి పేజి తరువాయి

ఉగ్రవాదుల చర్యను లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఖండించారు. ఇది పిరికిపంద చర్య అని మండిపడ్డారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిని విడిచిపెట్టం అని స్పష్టం చేశారు. ఇంతకుముందు అగస్ట్ 16న షోపియాన్ జిల్లాలోనే ఆపిల్ తోటలో సునీల్ కుమార్ అనే పండిట్ ను టెర్రరిస్టులు కాల్చి చంపారు. కొద్ది నెలలుగా కశ్మీరీ పండిట్లే లక్ష్యంగా దాడులు జరుగుతుండడంతో తమకు రక్షణ కల్పించాలని పండిట్లు డిమాండ్ చేస్తున్నారు.

# అయోధ్య రామమందిరానికి రూ. కోటి విరాళం

-మొదటి పేజి తరువాయి

చేసి బీజేపీలో చేరిన రాజగోపాల్ రెడ్డి మునుగోడు ఉపఎన్నికను చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. నవంబర్ 03న జరగనున్న ఈ ఉపఎన్నిక ఫలితాలు 06 న వెలువడనున్నాయి. రాజగోపాల్ రెడ్డితో పాటుగా బరిలో టీఆర్ఎస్ నుంచి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ నుంచి పాల్వాయి స్రవంతి ఉన్నారు.

# టీఆర్ఎస్ లో చాలా మంది అసంతృప్తిగా ఉన్నారు

-మొదటి పేజి తరువాయి

పలికారు. ఆనంతరం ఆయన మాట్లాడారు. టీఆర్ఎస్ లో చాలా మంది అసంతృప్తిగా ఉన్నారని, ఎలాంటి అవకాశం వచ్చిన పార్టీలో నుండి వెళ్లి పోయేందుకు రెడీగా ఉన్నారని తెలిపారు. టీఆర్ఎస్ లో ఘోరంగా అవమానాలుంటాయి టీఆర్ఎస్ లో ఘోరంగా అవమానాలుంటాయన్న నర్సయ్య గౌడ్.. అసలు పార్టీలో ఎందుకున్నామో తెలియదని చాలా మంది నేతలు అనుకుంటున్నారన్నారు. మంత్రులకైతే వారి శాఖ ఏంటో వారికే తెలియని పరిస్థితి ఉందన్నారు. డాక్టర్ గా కష్టపడి టీఆర్ఎస్ పార్టీ కోసం ఎంతో ఖర్చు చేశానని, కానీ పార్టీలో తనని దూరం పెట్టే ప్రయత్నాలు జరిగాయని నర్సయ్య గౌడ్ ఆరోపించారు. మునుగోడు టికెట్ తనకే దక్కాలని అనుకోలేదని, పదవుల కోసం పాకులాడే వ్యక్తి బూర నర్సయ్య గౌడ్ కాదని స్పష్టం చేశారు. పదవి లేకున్నా సరే కానీ మనుషులకు గౌరవం కూడా లేకపోతే పార్టీలో ఉండటం దేనికని ప్రశ్నించారు.

**కేసీఆర్ తీరుతో ఆ పరిస్థితి లేదు**

పార్టీలో తనకు జరిగిన అవమానం కేటీఆర్ కు జరిగితే తనకంటే 100 రెట్లు ఎక్కువగా రియాక్ట్ అయ్యేవాడన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయితే అన్ని వర్గాలు అభివృద్ధి చెందుతాయని అనుకున్నాను కానీ కేసీఆర్ తీరుతో ఆ పరిస్థితి లేదన్నారు. టీఆర్ఎస్ పార్టీలో ఎవరూ ఉండరని నర్సయ్య గౌడ్ జోస్యం చెప్పారు. కార్యకర్తలు నియోజకవర్గ ప్రజలతో సమావేశం అనంతరం వారి సూచన మేరకు ఏ పార్టీలో చేరేది తెలుపుతానని నర్సయ్య గౌడ్ తెలిపారు.

# ఒక్క రాజగోపాల్ రెడ్డి ధనవంతుడైతే.. రైతుల ఆదాయం పెరగదు

-మొదటి పేజి తరువాయి

అంతా బాగుపడుతదని మోదీ అనుకుంటున్నాడు. ఒక్కడు ధనవంతుడైతే దేశ సంపద పెరగదు. ఒక్క రాజగోపాల్ రెడ్డి ధనవంతుడైతే.. నల్లగొండ రైతుబిడ్డల ఆదాయం పెరగదు మోదీ. రూ. 18 వేల కాంట్రాక్ట్ మా నల్లగొండ జిల్లా అభివృద్ధికి ఇవ్వాలని చెప్పాం. పోటీ నుంచి తప్పుకుంటామని చెప్పాం. కానీ బీజేపీ నాయకుల నుంచి ఉలుకు లేదు, స్పందన లేదని కేటీఆర్ పేర్కొన్నారు.

**రైతులందరిది ఒకే కులం, ఒకే మతం**

తెలంగాణలో ఉన్నట్టు వ్యవసాయం, రైతు పథకాలు ఏ రాష్ట్రంలో కూడా లేవు అని కేటీఆర్ గుర్తు చేశారు. ఎద్దు ఏడ్చిన ఎవుసం బాగుపడదు. రైతు ఏడ్చిన రాజ్యం బాగుండదని పెద్దలు చెప్పారు. మిగతా రాష్ట్రాల్లో రైతులు కన్నీరు పెట్టుకుంటున్నారు. ఆ రైతుల కన్నీరు తుడిచే నాయకుడు లేడు. రైతులు, వ్యవసాయం, సాగునీరు గురించి ఆలోచించేది కేసీఆర్ ఒక్కరు మాత్రమే. రైతుకు కులం, మతం ఉండదు. మనందరిది ఒకే కులం, మతం అని చెప్పడానికే ఆకుపచ్చ కండువాను ధరిస్తాం. ఈ కండువాను రైతుల ఓట్లు దండుకోవడానికి వాడుకున్నారు అని కేటీఆర్ నిప్పులు చెరిగారు.

**రైతులను ఆదుకున్నది కేసీఆర్ మాత్రమే..**

రైతుల కష్టాలు అవగాహన చేసుకుని, ఆదుకున్న నాయకులు ఎవరూ లేరు. కానీ సీఎం కేసీఆర్ మాత్రమే రైతులను ఆదుకున్నారు. అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారు. ఇవాళ చాలా మంది చాలా మాటలు మాట్లాడుతున్నారు. నిన్న మొన్న వచ్చినోళ్లు కూడా కేసీఆర్‌ను తిడుతున్నారు. ఒక్కసారి పదేండ్లు వెనక్కి వెళ్దాం. కాలిపోయిన మోటార్లు.. పేలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లు, కరెంట్ కోతలు.. చార్జీల మోతలు, పోలీసు స్టేషన్లలో విత్తనాలు.. ఎరువుల కోసం లైన్లలో చెప్పులు ఆనాటి దుస్థితి. రైతు ఆత్మహత్యలు కూడా మన మహబూబ్‌నగర్, నల్లగొండ జిల్లాలో అధికంగా జరిగేవి. కానీ ఇప్పుడు వరిధాన్యం పండించడంలో ఉమ్మడి నల్లగొండ అగ్రభాగాన ఉందన్నారు. మా రైతు బిడ్డ సీఎం అయ్యాక రైతుల పరిస్థితి మారింది. ఇవాళ తెలంగాణలో కరెంట్ కోతల్లేవు. పదేండ్ల కింద రోజుకు పది గంటలు కరెంట్ పోతే అడిగినోళ్లు లేరు. కానీ ఇప్పుడు పది నిమిషాలు కరెంట్ పోతే పడిరానోళ్లు ఎగిరెగిరి పడుతున్నారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో కూడా వ్యవసాయానికి ఉచితంగా కరెంట్ ఇవ్వడం లేదు. ఒకవేళ అలా ఇస్తున్న రాష్ట్రం ఉంటే చూపించాలని ప్రతిపక్ష నేతలకు కేటీఆర్ సవాల్ విసిరారు.

# రాష్ట్రంలో రాహుల్ యాత్రపై పీసీసీ ఫోకస్

-మొదటి పేజి తరువాయి

యాత్ర ఫైనల్ అయింది.
రాష్ట్రంలో రాహుల్ 375 కిలోమీటర్ల యాత్ర
ఈనెల 23న తెలంగాణలోకి పాదయాత్ర ఎంటర్ కానుంది. రాష్ట్రంలో 15 రోజులు ఈ యాత్ర కొనసాగనుంది. ఈనెల 24, 25 వచ్చే నెల 3 తేదీల్లో యాత్రకు బ్రేక్ ఇవ్వనున్నారు. రాష్ట్రంలో రాహుల్ 375 కిలోమీటర్లు నడవనున్నారు. గ్రేటర్ హైదరాబాద్ లోనే 60కిలో మీటర్ల మేర పాదయాత్ర ఉంటుంది. రాష్ట్రంలో రాహుల్ యాత్ర విజయవంతం కోసం 10 ప్రత్యేక కమిటీలను వేయాలని పీసీసీ నిర్ణయించింది. అలంకరణ కమిటీ, ట్రాఫిక్ క్లియరెన్స్%--%పార్కింగ్ కమిటీ, మౌళిక వసతుల కమిటీ, ఫుడ్%--%వాటర్ మేనేజ్మెంట్ కమిటీ, మీడియా మేనేజ్మెంట్ కమిటీ, గార్బేజ్ కమిటీ, పబ్లిక్ మొబిలైజేషన్ కమిటీ, రూట్ కో ఆర్డినేషన్ కమిటీ, కల్చరల్ ఆక్టివిటీ కమిటీ, క్రౌడ్ మేనేజ్మెంట్ కమిటీలకు ఒకటి, రెండు రోజుల్లో బాధ్యులను నియమించనున్నారు.

**పీసీసీ ప్లాన్**

రాష్ట్రవ్యాప్తంగా రాహుల్ పాదయాత్రపై విస్తృత చర్చ జరిగేలా పీసీసీ ప్లాన్ చేసింది. పాదయాత్ర జరిగే మార్గంలోనే కాకుండా ఇతర గ్రామాల్లో చర్చ జరిగేలా, వాల్ పెయింట్, పోస్టర్లు, కరపత్రాలు, హోర్డింగులు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. సాంస్కృతిక కార్యక్రమాలు, కల్చరల్ యాక్టివిటీస్ కూడా ఏర్పాటు చేయాలని డిసైడైంది.

**మక్తల్ నుంచి నాందేడ్**

రాహుల్ ఈ నెల 23న ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని మక్తల్ దగ్గర కృష్ణా నది బ్రిడ్జి మీదుగా తెలంగాణాలో అడుగుపెట్టనున్నారు. మక్తల్ నియోజకవర్గం నుండి దేవరకద్ర, మహబూబ్ నగర్ టౌన్, జడ్చర్ల, షాద్ నగర్ టౌన్ మీదుగా శంషాబాద్ కు చేరుకుంటారు. అక్కడి నుంచి ఆరాంఘర్ మీదుగా ఓల్డ్ సిటీలోకి యాత్ర ప్రవేశిస్తుంది. బహదూర్ పూర, చార్మినార్, అఫ్జల్ గంజ్, ఎంజే మార్కెట్, గాంధీ భవన్, రవీంద్ర భారతి మీదుగా నెక్లెస్ రోడ్డులోని ఇందిరా గాంధీ విగ్రహం వరకు చేరుతుంది. ఇందిరా విగ్రహానికి నివాళు లర్పించి వర్ధంతి సభలో రాహుల్ ప్రసంగిస్తారు. ఇక అక్కడి నుండి బోయినపల్లిలోని గాంధీ ఐడియాలజీ సెంటర్, బాలానగర్, మూసాపేట జంక్షన్, కూకట్ పల్లి, మియాపూర్, పటాన్ చెరు, ముత్తంగి, సంగారెడ్డి క్రాస్ రోడ్, జోగిపేట శంకరం పేట్, మద్నూర్ మీదుగా నాందేడ్ కు వెళ్తారు.


# కేసీఆర్ పాలనలో ఊపిరిపోసుకున్న కులవృత్తులు...

- గీత కార్మికులకు అండగా ప్రభుత్వం...
- మునుగోడు మండలం పలివెల గ్రామంలో గీత కార్మికుల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యే కేపి వివేకానంద్...



**(మునుగోడు/శుభ తెలంగాణ)**మునుగోడు నియోజకవర్గ ఉప ఎన్నిక నేపథ్యంలో.. మునుగోడు మండల పరిధిలోని పలివెల గ్రామంలో ఏర్పాటు చేసిన గీత కార్మికుల ఆత్మీయ సమ్మేళనంలో శనివారం ముఖ్య అతిథులుగా రైతు బంధు సమితి రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి తో కలిసి కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపి వివేకానంద్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా గీత కార్మికులు పలు సమస్యలను వారి దృష్టికి తీసుకువచ్చారు.ద్విచక్ర వాహనాలు,దుకాణాల లైసెన్సులు,గ్రామంలో అసంపూర్తిగా ఉన్న సంఘం కమిటీ హాల్ కు నిధులు, ఒంటరి మహిళలకు పెండింగ్ లో ఉన్న పింఛన్లు మంజూరు వంటి సమస్యలను వారి దృష్టికి తీసుకువచ్చారు.ఈ మేరకు వారు స్పందించి ఆయా సమస్యలన్నీ పరిష్కరించే బాధ్యత తమదని హామీ ఇచ్చారు.త్వరలోనే నిధులు కేటాయించి కమిటీ హాల్ పూర్తి చేయిస్తామని మాటిచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో మంది గీత కార్మికుల కుటుంబాలకు సీఎం కేసీఆర్ పెద్దదిక్కుగా మారి ఆదుకుంటున్నారన్నారు.ఉమ్మడి పాలనలో ఎన్నో కుటుంబాలు అప్పటి ప్రభుత్వం అందించే అరకొర సాయం సరిపడక వీధిన పడ్డాయని,ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు తర్వాత పరిస్థితిని గుర్తించిన సీఎం కేసీఆర్ గీత కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని నిశ్చయించారన్నారు.స్వరాష్ట్ర సాధన అనంతరం కులవృత్తులు ఊపిరిపోసుకున్నాయన్నారు. కులవృత్తులవారు నేడు దర్జాగా బతుకుతున్నారన్నారు. మృతిచెందిన గీత కార్మికుల కుటుంబాలకు రూ.5లక్షలు, శాశ్వత వైకల్యం పొందిన వారికి రూ.5లక్షలు,తాత్కాలిక వైకల్యం పొందిన వారికి రూ.10వేల ఎక్స్‌గ్రేషియా అందిస్తూ గీత కార్మికుల కుటుంబాల్లో సర్కారు భరోసా నింపుతుందని గుర్తు చేశారు. జరగబోయే మునుగోడు ఉప ఎన్నికలో సీఎం కేసీఆర్ బలపర్చిన బీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మరియు సంఘం సభ్యులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మునుగోడు ఉపఎన్నిక లో ఉప్పల్ ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి ఆధ్వర్యంలో జోరుగా ప్రచారం...



**(చౌటుప్పల్ లక్కారం/శుభ తెలంగాణ)**ఉప్పల్ ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి ఆధ్వర్యంలో మునుగోడు ఉప ఎన్నికల ప్రచారానికి చౌటుప్పల్ పురపాలక సంఘం లక్కారం లోని 7,8 వార్డు ల ఇంఛార్జి గా ఉప్పల్ నియోజకవర్గ కార్పొరేటర్లు,టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీనియర్ నాయకులతో కలిసి మునుగోడు ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ప్రవేశపెట్టే ప్రజా సంక్షేమ పథకాలను వివరిస్తూ మునుగోడు ఉపఎన్నిక బరిలో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కారు గుర్తుకే ఓటు వేయాలని అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి ధనపాల్ రెడ్డి,టిఆర్ఎస్ సీనియర్ నాయకులు జనుంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి,గరిక సుధాకర్,సుడుగు మహేందర్ రెడ్డి,కాసం మహిపాల్ రెడ్డి,మేకల ముత్యం రెడ్డి,పల్లె నర్సింగరావు, డాక్టర్ బి.వి చారి,వేముల సంతోష్ రెడ్డి,గిల్బర్ట్,పెద్దాపురం కుమారస్వామి,కొరపక అంజి, జెసిబి రాజు,మస్క సుధాకర్, ఉప్పల్ నియోజకవర్గ మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ ఎం.కె బద్రుద్దీన్,ఎండి గౌస్,చిన్న దుర్గయ్య ,బాబు, నందికంటి శివ,దాసరి కరుణాకర్, రాజ్ కుమార్,స్వీట్ హౌస్ రాజు, వెంకటేశ్వర్ రెడ్డి,గంప కృష్ణ ,వంశి రాజ్, సర్వరాజ్,మహిళలు కృష్ణవేణి, భాగ్యమ్మ ,అలివేలు, భారతీ,లక్ష్మి కోటేశ్వరి,అంజమ్మ , అనసూయ,జ్యోతి,స్థానిక టిఆర్ఎస్ నాయకులు నవీన్ రెడ్డి, బాలరాజు, సంజయ్ బాబు,నవీన్,ప్రవీణ్, సత్తయ్య గౌడ్,మల్లయ్య గౌడ్, శంకర్ ముదిరాజ్,టిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# లయన్స్ సేవా తరుణి ఆధ్వర్యంలో అన్నదానం



మానవసేవ మాధవ సేవకు మించిందని అవసరార్థులకు కడుపునిండా అన్నం పెట్టిన వారు మహా దానం చేసిన పుణ్యం కట్టుకుంటారని లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు సేవా తరుణి అధ్యక్షురాలు వజినపెల్లి దీప తెలిపారు. ప్రపంచ ఆహార దినోత్సవం, క్లబ్ సభ్యురాలు దొనికెన రజిని జన్మదినాన్ని పురస్కరించుకుని శనివారం తొర్రూరులో నిరుపేదలకు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సమాజంలోని అవసరార్థులకు నిరంతరం సేవలందించడమే లయన్స్ క్లబ్ ల లక్ష్యమని తెలిపారు. సేవే లక్ష్యంగా లయన్స్ క్లబ్ లు వివిధ రకాల కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోందన్నారు. ఈ క్రమంలోనే క్లబ్ ప్రతినిధులు, నాయకత్వం వహించి ఎన్నో రకాల సేవా కార్యక్రమాలు చేపట్టిన వారి జన్మదినం సందర్భంలో ఈ తరహా సేవలు అందించడం ఆనవాయితీగా వస్తోందని చెప్పారు. అన్ని దానాల్లో అన్నదానాన్ని మహాదానంగా అభివర్ణిస్తారని మనకు చేతనైనంత మేరకు పేదల కడుపు నింపే కార్యక్రమాలు చేపడితే ఎంతో సంతృప్తిని కలిగిస్తుంది చెప్పారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి వజినేపల్లి శైలజ, కోశాధికారి చీదర నీలిమ, పెరుమాండ్ల స్వాతి, దొనికెన నగేష్, పెరుమాండ్ల రమేష్, మహంకాళి భూపతి, మెండిస్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కేటీఆర్ ను కలిసిన ఉప్పల్ నాయకులు బండారు లక్ష్మారెడ్డి.....

**(హైదరాబాద్ /శుభ తెలంగాణ)శనివారం మంత్రి కేటీఆర్ ను హైదరాబాద్ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన ఉప్పల్ టిఆర్ఎస్ నాయకులు బండారి లక్ష్మారెడ్డి. మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంచార్జ్ మరీ రాజశేఖర్ రెడ్డి,మేమూరి మహేష్ గౌడ్ తదితరులు బండారి లక్ష్మారెడ్డి వెంట ఉన్నారు....**



# చేతులు శుభ్రతతో వ్యాధులు దూరం

తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామంలో అంగన్ వాడీ కేంద్రం 5 లో అంతర్జాతీయ చేతుల పరిశుభ్రత దినోత్సవం సందర్బంగా శనివారం బాలింతలకు,గర్భిణీలకు,యుక్త వయసు బాలికలకు చేతులు శుభ్రత గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు,ఈకార్యక్రమం లో ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎండి హబిబున్నీసాబేగం మాట్లాడుతూ చేతులు పరిశుభ్రతతో పలు వ్యాధులు సోకకుండా నివారించుకోవచ్చున్నారు, కాలకృత్యాలకు వెళ్లి రాగానే ముందుగా కాళ్ళు తరువాత సబ్బుతో చేతులు శుభ్రం చేసుకోవాలని,భోజనానికి ముందు తప్పనిసరిగా చేతులు సబ్బుతో కడుక్కోవాలని సూచించారు,అనంతరం గర్భిణీలతో,బాలింతలతో,మరియు బాలికలతో చిన్నారులతో చేతులు శుభ్రం చేసుకునే విధానాన్ని చేపించారు,ఈకార్యక్రమంలో అంగన్ వాడీ టీచర్ పద్మ,ఆయా ముత్యాలు,గర్భిణీలు,బాలింతలు,బాలికలు,చిన్నారులు ఉన్నారు,

# క్రీడాకారుని మరణం తీరనిలోటు

- జే. యన్. యస్. హన్మకొండ వరంగల్



మెడలిస్టు షటిల్ క్రీడాకారుడు గుమ్మడి పవన్‌కుమార్, అకాలమరణం మన షటిల్ క్రీడకు తీరని లోటు . వారి మరణం బాధాకరమైనది.వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుచూ ...... టిబిఏ జేయన్‌యస్ హన్మకొండ, వరంగల్ . ఈ సందర్భముగ టి.బి.ఏ.జే. యన్.యస్ హన్మకొండ వరంగల్ ఆధ్వర్యంలో సంతాపం దినంగ పాటిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించి వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుచూ మౌనం పాటించడని జరిగింది. గుమ్మడి పవన్‌కుమార్ షటిల్ ఆట తీరును వారితో జేయన్‌యస్ కు అనుబంధం, వారి స్నేహపూర్వక వ్యక్తిత్వం గురించి కొనియాడారు, వారి మరణం మన అందరికి ముఖ్యంగ షటిల్ క్రీడా రంగానికి పెద్ద తీరని లోటని టిబిఏ జే.యన్.యస్. అద్యక్షులు బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, మాట్లాడి సంతాపాన్ని తెలియ చేసారు. సంతాప సమావేశంలో షటిల్ కోచ్ కూరపాటి రమేష్,గడ్డం కేశవమూర్తి,పోరిక విజయకుమార్, తమ్మడపల్లి రాజు, హరిక్రిష్ణ,ప్రతాప్,ఫిరోజ్,సుమంత్,పూజారి విజయకుమార్,బాలక్రిష్ణ బుర్రసుధాకర్, రమనారమడ్డి ,ప్రేమ్, మహేందర్,శశి,,కిరణ్,శ్రీనివాస్, వేణు,మధు,క్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు...

# టీపీసీసీ సెక్రటరీ నివాసంలో మాజీ మంత్రులు

**న్యూస్ ఇండియా, అక్టోబరు 15(ఎల్బీనగర్ ప్రతినిధి యాదగిరి):** మునుగోడు ఉప



ఎన్నికల నేపథ్యంలో ప్రచారం ముగించుకొని హైదరాబాద్ కి బయల్దేరిన మాజీ మంత్రులు సీనియర్ నేత హనుమంత రావు,గీత రెడ్డి,మాజీ ఎంఎల్సీ రాములు నాయక్ తుర్కయంజాల్లో టీపీసీసీ సెక్రటరీ కొత్త కుర్మ శివకుమార్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ అధ్యక్షురాలు మంగమ్మ, నాయకులు గుడ్ల అర్జున్ తదితరులు టీపీసీసీ నేతలను మర్యాదపూర్వకంగా శాలువాలతో సత్కరించారు.

# ప్రభుత్వ అండతో ఆదర్శంగా నిలుస్తున్న ప్రభుత్వ పాఠశాలలు

- విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేసిన కౌన్సిలర్ కవితశేఖర్ గౌడ్



పాఠశాలలో సకల వసతులతో నాణ్యమైన విద్యను అందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నాయని తుర్కయంజాల్ కౌన్సిలర్ కవితశేఖర్ గౌడ్ తెలియజేశారు. శనివారం తుర్కయంజాల్ మున్సిపాలిలోని కమ్మగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం అందించే దుస్తులను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత -ప్రభుత్వ పాఠశాలల మీద ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి మన ఊరు మన బడి తో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రభుత్వ పాఠశాలలో సకలవస్తులు కల్పించిందని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలోనే అనుభవంతో కూడిన ఉపాధ్యాయులతో విద్యా బోధనతో నాణ్యమైన పాల్గొన్నారు.శిధిలావస్థలో ఉన్న తరగతి గదికి నూతనంగా తలుపులు మరియు విద్యార్థులు కూర్చోవడానికి పట్టాలు ఇస్తానని తెలియజేసినారు
విద్య విద్యార్థులకు అందుతుందని కార్పొరేట్ స్థాయి పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు మారాయని ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూపతి దాసు, ఉపాధ్యాయురాలు రాణి కౌన్సిలర్లకి పాఠశాల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

# వికలాంగులకు రూ.3016/- పింఛన్ ఇస్తున్న మహాత్ముడు కెసిఆర్

- దివ్యాంగుల కార్పొరేషన్ ఛైర్మన్ డా.కె.వాసుదేవరెడ్డి



మర్రిగుడెం మండలము సారముపేట గ్రామంలో వికలాంగుల లబ్ధి దారుల ఇంటింటా ప్రచారంలో భాగంగా నేడు వికలాంగుల లబ్ధి దారుల ముఖ్యులతో సమావేశం అయ్యి ముఖ్యమంత్రి కేసీఅర్ వికలాంగుల కు ఇస్తున్న సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ, దేశంలో ఏ రాష్ట్రంలో ఇవ్వని విధంగా తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఅర్ నెలకు వికలాంగులకు రూ.3016/- ఇస్తున్న మహాత్ముడు అని వివరించన దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ డా.కె.వాసుదేవరెడ్డి.ఈ సమావేశంలో వాసుదేవరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రములో నెలకు 5,54,000 మంది దివ్యంగులకు సం.రానికి రూ.2000 కోట్లు ఒక్క మునుగోడు లోనే 8000 మందికి నెలకు రూ.3016/- 2.50 లక్షలు అందిస్తూ ఆసరా ద్వారా ఆదుకుంటు, మన ఆత్మ ఆగౌరవాన్ని, మనలో ఆత్మ విశ్వాసాన్ని నింపి ప్రోత్సహిస్తున్న మనసున్న నాయకుడు మన కేసీఅర్ అని చైర్మన్ వాసిరెడ్డి కొనియాడారు.

# నేడే గ్రూప్ 1 పరీక్ష

## సూర్యాపేట జిల్లా కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్





సూర్యాపేట జిల్లాలోని గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష సందర్భంగా సూర్యాపేట పట్టణంలోని ఎస్వీ ఇంజనీరింగ్ కాలేజీలో జిల్లా కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్ పరీక్ష కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు ఎలాంటి లోటపాట్లకు తావివ్వకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు సూర్యాపేటలో 31 కేంద్రాలలో 9181 మంది పరీక్షకు హాజరవుతారని అధికారులు ఎటువంటి అలసత్వం ప్రదర్శించకుండా నిబంధనల మేరకు నడుచుకోవాలని సూచించారు విద్యార్థులందరికీ బయోమెట్రిక్ అటెండెన్స్ తర్వాతనే పరీక్ష హాల్లోకి అనుమతించాలని పరీక్షకు సంబంధించి పకడ్బందీగా పూర్తి ఏర్పాట్లు చేశామని సమన్వయ%శీ% తో పరీక్షను నిర్వహించి విజయవంతం చేయాలనీ తెలిపారు పరీక్షకు హాజరయ్యేవారు హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకొని సరైన సమయానికి చేరుకొని పరీక్షను ఎటువంటి అవకతవకలకు పాల్పడకుండా ప్రశాంతంగా పరీక్షా వ్రాసేలా చూడాలని చీఫ్ సూపరేండెంట్ లకు పలు సూచనలు సలహాలు చేశారు

బయో మెట్రిక్ హాజరు దృష్ట్యా ఉదయం 8-30 గంటల నుండి పరీక్షా కేంద్రంలోకి అనుమతి ఉంటుందని 10-15 ల తర్వాత పరీక్షా కేంద్రంలో ఎట్టి పరిస్థితిలో అనుమతి ఉండదని తెలిపారు హాల్ టికెట్ తో పాటు బ్లూ/బ్లాక్ పాయింట్ పెన్ ప్రభుత్వ గుర్తింపు కార్డ్ లలో (పాన్ కార్డు ఓటర్ కార్డ్ ఆధార్ కార్డ్ డ్రైవింగ్ లైసెన్స్ పాస్ పోర్ట్) ఏదైనా ఒకటి తీసుకొని రావాలని సూచించారు హాల్ టికెట్ పై ఫోటో సరిగ్గా ప్రింట్ కాని అభ్యర్థులు గెజిటెడ్ అధికారితో సంతకం చేసిన 3 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలతో పరీక్ష కేంద్రాలకు హాజరు కావాలని తెలిపారు

పరీక్ష కేంద్రంలో రైటింగ్ ప్యాడ్ లు మొబైల్ ఫోన్ క్యాలుకులేటర్ ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి ఉండదని పరీక్ష కేంద్రాల్లో అభ్యర్థులు చెప్పులు మాత్రమే ధరించాలని షూ ధరించి రావద్దనీ సూచించారు ఓ ఎమ్ ఆర్ జవాబు పత్రంపై వైటనర్/చాక్ పవర్/బ్లేడ్/ఎరేజర్ ఉపయోగించడం నిషేధమని పరీక్ష పూర్తయ్యే వరకు అభ్యర్థులెవరు పరీక్ష హాల్ నుండి బయటకు వెళ్లడానికి అనుమతించబడరని సూచించారు

పరిక్షా కేంద్రాలలో అభ్యర్థులకు బెంచీలు టేబుల్స్ ఫ్యాన్లు నిరంతర విద్యుత్ త్రాగు నీటి సదుపాయం టాయిలెట్స్ ఏర్పాటు చేయడం జరిగిందని బయోమెట్రిక్ తరువాతనే అభ్యర్థులకు లోపలికి వదులాలని సూచించారు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రూప్ -1 పరీక్షలను ఎలాంటి తప్పులు దొర్లకుండా విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేయాలని తెలిపారు ఈ పర్యటన లో రెవిన్యూ డివిజనల్ అధికారి రాజేంద్ర కుమార్ పోలీస్ శాఖ అధికారులు ప్రిన్సిపల్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పెద్దవంగర మండలం ఉప్పరగూడెం గ్రామంలో వైకుంఠధామం ప్రారంభోత్సవం

- గ్రామాలలో చనిపోయిన పార్థివా దేహాలను ఖననం చేయడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గౌరవ CM KCR గారు నిర్మించిన వైకుంఠ దామలు ఎంతోగానో ఉపయోగపడుతుందని టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య పెద్దవంగర గారు అన్నారు.
- గౌరవ" శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు రాష్ట్ర పంచాయతీ రాజ్ &RWS శాఖ మంత్రి గారి సహకారంతో



ఈరోజు ఉప్పరగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన వైకుంఠ దామని స్థానిక సర్పంచ్ దుంపల జమున మరియు టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య, పాలకుర్తి దేవస్థానం చైర్మన్ V. రాంచంద్రయ్య శర్మ గారు కలిసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగిందని తెలిపారు.

☛ఈ కార్యక్రమంలో బొమ్మెరాబోయిన రాజు, ఉపసర్పంచ్లు నానాభాల సోమల్లు శ్రీరాం రాము, PACS డైరెక్టర్ అనపురం రవి, వార్డు సభ్యులు పాశం పరుశరామ్, ముస్కు మహేందర్, నీలం రవళి సతీష్, పొన్నాల ఇందిరా వెంకన్న, పెద్ది సంతోష్, నానాభాల కుమార్, గ్రామ పార్టీ అధ్యక్షులు నీలం సోమయ్య, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు MD. ముజీబ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీరాం సంజయ్, మండల TRS నాయకులు శ్రీరాం సుదీర్, దుంపల సమ్మయ్య,గౌడ సంగం ఉపాధ్యక్షులు బొమ్మెరా మదర్, నాయకులు బయన ధర్మాపాల్, జిలుకరా సందీప్, దుంపల నరసింహ, సోమ యాకయ్య, పాశం ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు..

## నలంద పాఠశాలనుసీజ్ యాలని..విద్యార్థి సంఘాల ధర్నా..

- ఎంఇఓ కార్యాలయం,నలంద స్కూల్ ఎదుట
- విద్యార్థి సంఘాల నాయకులు పంతం విజయేందర్, వెలిశాల శ్యామ్




తొర్రుర్ డివిజన్ కేంద్రంలో శ్రీ చైతన్య ముసుగులో ఎలాంటి అనుమతులు లేకుండా నడుపుతున్న నలంద పాఠశాలను సీజ్ చెయ్యాలని,యాజమాన్యం పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని,ఎస్సి జనసంఘం విద్యార్థి సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు పంతం విజయేందర్,టి యస్ యఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెలిశాల శ్యామ్ విద్యార్థులతో కలిసి తొర్రుర్ ఎంఇఓ కార్యాలయం,మరియు నలంద పాఠశాల ఎదుట శనివారాం ధర్నా చేపట్టారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు సంత్సరాలుగా ఎలాంటి పర్మిషన్ లేకుండా శ్రీ చైతన్య ముసుగులో నడుస్తున్న నలంద పాఠశాల పై చర్యలు తీసుకోకుండా అధికారాలు జాప్యం చేస్తు,యాజమాన్యానికి కొమ్ము కాస్తున్నరని అన్నారు,జిల్లా ఉన్నత ధికారులు తక్షణమే స్పందించి అనుమతిలేని నలంద పాఠశాలని సీజ్ చేసి,600 విద్యార్థులకు న్యాయం చెయ్యాలని,యాజమాన్యం పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు

ఈ కార్యక్రమంలో గణేష్,సంపత్, శ్రీనివాస్,సురేష్,నగేష్,నవీన్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

## అబ్దుల్ కలాం సేవలు చిరస్మనీయం

- నేషనల్ హ్యూమన్ రైట్స్ అధ్యక్షుడు మంగళపల్లి హుస్సేన్



మాజీ రాష్ట్రపతి,అనుశాస్త్ర సాంకేతిక పరిజ్ఞాన పితామహుడు ఏపీజే అబ్దుల్ కలాం సేవలు చిరస్మనీయమని,నేషనల్ హ్యూమన్ రైట్స్ అధ్యక్షుడు మంగళపల్లి హుస్సేన్ అన్నారు.అబ్దుల్ కలాం 91వ జయంతి సందర్భంగా నేషనల్ హ్యూమన్ రైట్స్ తొర్రూరు మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం పట్టణ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంగళపల్లి హుస్సేన్ పాల్గొని,అబ్దుల్ కలం చిత్రపటానికి పూలమాలలు,వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..భారత దేశంలో శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానానికి ఊపిరి పోసి భవిష్యత్ తరాల వారికి స్పూర్తినిచ్చిన మహనీయుడు అబ్దుల్ కలామని,ఒక సామాన్య కుటుంబంలో జన్మించి,భారత రాష్ట్రపతి అత్యున్నతమైన పదవిని అలంకరించిన గొప్ప మహనీయుడని కొనియాడారు.భారతరత్నతోపాటు ప్రపంచ దేశాలకు గడగడ లాడించి రాకెట్స్ తయారుచేసి భారతదేశం గొప్పతనం ప్రపంచ దేశాలకు చాటిచెప్పిన నవభారత నిర్మాత అని,ఎంతోమంది పేద విద్యార్థుల వారి ఆలోచన విధానంలో మార్పు తీసుకొచ్చిన ఘనత కేవలం అబ్దుల్ కలాంకే దక్కుతుందన్నారు.ప్రతి విద్యార్థి అబ్దుల్ కలాంను స్పూర్తిగా తీసుకొని సమాజ శ్రేయస్సుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తొర్రూరు డివిజన్ ప్రెసిడెంట్ పల్లెర్ల రమేష్,మండల ప్రెసిడెంట్ ఉమేష్,రాష్ట్ర ట్రెజరీ శ్రీరామ్ నవీన్,పాలకుర్తి నియోజకవర్గ జాయింట్ సెక్రెటరీ రాజశేఖర్,గంధం లాలయ్య,గార వీరస్వామి,మండల కమిటీ సభ్యులు నరేష్,ఏకమల్లు,వెల్తూరి పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.

## భరతమాత గర్వించదగ్గ గొప్ప శాస్త్రవేత్త అబ్దుల్ కలాం..



భారత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం గారి 91వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.బీజేపి తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ ఆధ్వర్యంలో స్థానిక జయశంకర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన అబ్దుల్ కలాం గారి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.

ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు నియోజకవర్గ ఇన్చార్జి పెదగాని సోమయ్య మాట్లాడుతూ అబ్దుల్ కలాం గారి జీవితం అందరికీ స్ఫూర్తిదాయకం అని తెలిపారు.భరతమాత గర్వించదగ్గ గొప్ప శాస్త్రవేత్త అబ్దుల్ కలాం అని కొనియాడారు.భారత శాస్త్ర సాంకేతిక రంగాల్లో కలాం గారి సేవలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని తెలిపారు.క్షిపణి రంగంలో భారత ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి అని తెలిపారు. ప్రపంచ ఖ్యాతి గాంచిన నాసా శాస్త్రవేత్తలు నివ్వెరపోయేలా భారత క్షిపణి రంగాన్ని అభివృద్ధి చేసిన అబ్దుల్ కలాం గారు భారత రక్షణ శాఖ కు ఎన్నో రకాల క్షిపణులను అందించి మిసైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా గా ప్రఖ్యాతి పొందారు అని తెలిపారు మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి గారి ప్రోత్సాహంతో పోఖ్రాన్ లో అణు పరీక్షలు నిర్వహించి భారతీయ శాస్త్రవేత్త ల సత్తాను ప్రపంచానికి చాటి చెప్పారు అని, కాలం గారి స్ఫూర్తి తో నేడు అనేక మంది యువకులు క్షిపణి రంగంలో సేవలు అందిస్తున్నారు అని తెలిపారు.కలాం గారి కలలను నిజం చేయాలని వారి ఆశయ సాధనలో భాగంగా ప్రధాని నరేంద్ర మోడీ గారు ధేశ వ్యాప్తంగా పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను యువశాస్త్ర వేత్తలు గా తయారు చేయడం కోసం ఉన్నత పాఠశాలలో అటల్ టింకరిఃగ్ ల్యాబ్స్ ఏర్పాటు చేయడం, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించే పలు కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రోత్సాహం అందిస్తున్నారని తెలిపారు.సాధారణ పేద కుటుంబానికి చెందిన కలాం గారు పేపర్ బాయ్ నుండి ధేశ అత్యున్నత స్థాయి ప్రెసిడెంట్ స్థాయికి ఎదిగారు అని వారి జీవితం అందరికీ ఆదర్శప్రాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర, జిల్లా నాయకులు పరుపాటి రాం మోహన్ రెడ్డి,పూసాల శ్రీమాన్,జలగం వెంకన్న, మంగళపళ్ళి యాకయ్య, పైండ్ల రాజేష్, రాయపురం రాజకుమార్, జలగం రవి,కాగు నవీన్,గట్ల భరత్,వినయ్ శర్మ, నూకల నవీన్,గంధం రాజు,కె.శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## హరితహారం లో నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలి.

ఎంపీడీవో ఎస్ కుమార్.



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న హరితహారం కార్యక్రమంలో భాగంగా నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని లేనియెడల సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో ఎస్.కుమార్ అన్నారు. తొర్రుర్ మండలం అమ్మాపురం గ్రామంలో రోడ్డుకు ఇరు ప్రక్కల నాటిన మొక్కలను పరిశీలించిన అనంతరం సంబంధిత కూలీలు నాటిన మొక్కలకు ముళ్ల కంపలతో ఫెన్సింగ్ వేస్తున్న తీరును చూసి అభినందించిన అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని, మొక్కలను సంరక్షించుకోవడం కోసం వన సేవకులను వెంటనే నియమించుకొని ప్రతి మొక్కను కాపాడాల్సిన బాధ్యత సంబంధిత గ్రామపంచాయతీలపై ఉందని మొక్కల పెంపకంపై నిర్లక్ష్యం వహిస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## లయన్స్ సేవా తరుణి ఆధ్వర్యంలో అన్నదానం

మానవసేవ మాధవ సేవకు మించిందని అవసరార్థులకు కడుపునిండా అన్నం పెట్టిన వారు మహా దానం చేసిన పుణ్యం కట్టుకుంటారని లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు సేవా తరుణి అధ్యక్షురాలు వజినపెల్లి దీప తెలిపారు. ప్రపంచ ఆహార దినోత్సవం, క్లబ్ సభ్యురాలు దొనికెన రజిని జన్మదినాన్ని పురస్కరించుకుని శనివారం తొర్రూరులో నిరుపేదలకు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సమాజంలోని అవసరార్థులకు నిరంతరం సేవలందించడమే లయన్స్ క్లబ్ ల లక్ష్యమని తెలిపారు. సేవే లక్ష్యంగా లయన్స్ క్లబ్ లు వివిధ రకాల కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోందన్నారు. ఈ క్రమంలోనే క్లబ్ ప్రతినిధులు, నాయకత్వం వహించి ఎన్నో రకాల సేవా కార్యక్రమాలు చేపట్టిన వారి జన్మదినం సందర్భంలో ఈ తరహా సేవలు అందించడం ఆనవాయితీగా వస్తోందని చెప్పారు. అన్ని దానాల్లో అన్నదానాన్ని మహాదానంగా అభివర్ణిస్తారని మనకు చేతనైనంత మేరకు పేదల కడుపు నింపే కార్యక్రమాలు చేపడితే ఎంతో సంతృప్తిని కలిగిస్తుంది చెప్పారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి వజినేపల్లి శైలజ, కోశాధికారి చీదర నీలిమ, పెరుమాండ్ల స్వాతి, దొనికెన నగేష్, పెరుమాండ్ల రమేష్, మహంకాళి భూపతి, మెండిస్ తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com